# ప్రవాసాంధ్రుల పేజీ


**- సాక్షి.**

**సెయింట్ లూయిస్ వైదిక దేవాలయము ప్రారంభోత్సవకార్యక్రమము.**

**తేదీ : అక్టోబరు 17 వ తేదీ 2007 సమయము : ఉదయము 8:00 గంటలు**

**స్థలము : Nithyananda Ave., (MillStone crossing)**
**House Springs, MO 63051**

నగరానికి 30 నిమిషముల ప్రయాణ దూరములోనున్న సెయింట్ లూయిస్ వైదిక దేవాలయ ప్రాంగణములో మూర్తి ప్రతిష్ఠ ఘనముగా, కన్నుల పండుగగా జరిగింది. నిత్యానంద అవెన్యూ మీదుగా వెళ్తుంటే ఆశ్రమము, వైదిక విజ్ఞానశాస్త్ర విశ్వవిద్యాలయము ప్రాంగణములు దర్శనమిస్తాయి. అందమైన ఆ ప్రదేశము ప్రతివారినీ మంత్రముగ్ధులను చేస్తూ, అంతర్గతమైన ఆనందాన్ని పెల్లుబికేటట్లు చేస్తుంది. ఈ ప్రాంగణము 140 ఎకరముల విస్తీర్ణములో అందమైన పుష్కరిణి, చుట్టూ పరమహంస ఉద్యానవనంతో అలరారుతున్నది.



హోమము అనంతరము శక్తి పూరితమైన నీటితో వెంకటేశ్వరస్వామికి అభిషేకము చేస్తున్న సన్నివేశము

ఉత్తర అమెరికాలోనే అతి ఎత్తైన వెంకటేశ్వరస్వామి, తన దేవేరులైన శ్రీదేవి, భూదేవి సమేతంగా తిరుమలను గుర్తు చేసేవిధంగా ఉన్నదనడంలో (పరమహంస శ్రీ నిత్యానంద స్వామీజీ మాటల్లో ఇది పశ్చిమ తిరుమల) అతిశయోక్తి ఎంతమాత్రమూ లేదు. అతి శక్తివంతమైన శివ లింగము, గణేశుడు కూడా కొలువుతీరి ఉన్నారు. ఈ దేవాలయ సందర్శనానుభూతిని పదాలలో చెప్పడం కష్టము, దీనిని ఎవరికి వారు ఆ స్వామి సన్నిధిలో అనుభవించి, ఆ పరమానంద స్థితిని పొందవలసినదే. దర్శనము చేసికొన్నవారు ఆ అనుభవమును పొందారు.

*** *** ***

**శ్రీ సత్య సాయిబాబా గారి 82వ జన్మదిన వేడుకలు**

**తేది : నవంబరు 17, 2007 సమయము : మధ్యాహ్నము 2 గంటలకు.**

**వేదిక : Unity Christ church**
**33 Skinker**
**Clayton, MO 63105**

శ్రీ సత్యసాయిబాబా గారి జన్మదిన వేడుకలు అనుకున్న సమయము మధ్యాహ్నం 2 గంటలకు మొదలయ్యాయి.

ఈ కార్యక్రమము John Schierman గారి స్వాగత ఉపన్యాసముతో మొదలై, సత్య సాయి స్పిరిట్యుయల్ ఎడ్యుకేషన్ గురించి మరియు ఈ సంస్థ చేబడుతున్న కార్యక్రమాల గురించి అవగాహన కలిగించే విధముగ



కొనసాగింది. తరువాత SSE బాలబాలికలు పాల్గొన్న నాటకం మొదలయ్యింది. ఈ నాటకం, చిన్న వయస్సులోనే ఆత్మజ్ఞానాన్ని పొందిన, నచకేతుని గురించి. ఇందులో పాల్గొన్న బాలబాలికలు అందరూ ఆయా పాత్రలలో లీనమై ఆ నాటకాన్ని రక్తి కట్టించారు. ఈ నాటకాన్ని తిలకించిన ప్రేక్షకులు ముగ్ధులై పిల్లలను ఎంతగానో కొనియాడారు. ఈ విజయము వెనుక SSE టీచర్ల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహము ప్రశంసనీయము. ఈ కార్యక్రమము ఆద్యంతమూ కూర్చిన సంగీతం మనోహరంగా (సాయి మానస పుత్ర రత్నాలు కూర్చిన హారంగా) ఉంది. ఇది చూసిన తరువాత పిల్లలనుండి పెద్దవారు నేర్చుకోవలసినది చాలా ఉందని అనిపించడం సహజం. ఈ SSE బాలబాలికలలో ఎంతో మంది నచకేతులున్నారు. కాని, వారిని గుర్తించే పరిస్థితిలో మనము లేము. భగవాన్ శ్రీ సత్య సాయి కృపతో, మనము సత్యము, అహింస, శాంతి, ప్రేమ, ధర్మవర్తనలనే విలువలతో కూడిన సమాజమును చూడగలమని ఆశిద్దాం! నాటకం అనంతరము, వక్తలు Pallavi Anand, Umesh Choksi, Veena Suneja, Anil Gopal, Pranesh Rao, Praveen Patel, Sharada Umanath, Dr. Venu Gopal మొదలైనవారు అతి విలువైన వారి వారి అనుభవములను ప్రేక్షకులతో పంచుకున్నారు. అవి ఒక్కొక్కటి ఒక మంచి ముత్యము - వాటిని అన్నిటిని కూర్చి ఒక ముత్యాల దండగా చేసికోవచ్చు. తరువాత కార్యక్రమము వందన సమర్పణతో ముగిసింది. అనంతరం ప్రేక్షకులకు రుచికరమైన వంటకాలతో భోజనం సమకూర్చడం జరిగింది.



*** *** ***